# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనం శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 305, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -09 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## స్టార్టప్ క్వీన్స్..
## కొత్త ఆలోచనలతో దుమ్మురేపుతున్న మహిళా రాణులు



: భారతీయ మహిళలు ప్రతి రంగంలోనూ తమ సత్తా చాటుతున్నారు. నేడు చాలా మంది భారతీయ మహిళలు వ్యాపార ప్రపంచంలో తమకంటూ ఒక పేరు తెచ్చుకున్నారు. నేడు చాలా స్టార్టప్‌లను మహిళలు సొంతంగా నిర్వహిస్తున్నారు. కొత్త ఆలోచనలతో స్టార్టప్ లలో దుమ్మురేపుతున్న మహిళా రాణుల గురించి మిగతా..2లో

## టన్నెల్ లోపల ఆక్సిజన్ లేదు.. రంగంలోకి రోబోలు..
## ఎస్ఎల్‌బీసీ వద్ద తాజా పరిస్థితి ఏంటి?



హైదరాబాద్ : : ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం జరిగి రెండు వారాలు గడుస్తున్నాయి. కానీ గల్లంతైన వారి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. అత్యాధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నా ఫలితం దక్కడం లేదు. టన్నెల్ లోపలికి వెళ్లే పరిస్థితులు అనుకూలంగా లేవు. టన్నెల వద్ద తాజా పరిస్థితులు ఇలా ఉన్నాయి.

టన్నెల్‌లో సహాయక చర్యలు : ఎస్ఎల్‌బీసీ వద్ద జరిగిన ప్రమాదం ఒక జాతీయ విపత్తు అని.. మిగతా..2లో

## ఉమెన్స్ డే రోజు దారుణం.. ఇజ్రాయెల్ టూరిస్ట్‌పై గ్యాంగ్‌రేప్

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కర్ణాటకలో ఓ దారుణం వెలుగులోకి వచ్చింది. ఇజ్రాయెల్ మహిళా పర్యాటకురాలు, హోమ్ స్టే యజ మానిపై ఓ గ్యాంగ్ సామూహిక అత్యాచారానికి పాల్ప డ్డారు. ఈ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. టెక్ హబ్ బెంగళూరు నుంచి 350 కి.మీ దూరంలో ఉన్న కొప్పల్ అనే ప్రాంతంలో మిగతా..2లో





# ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే
# అదే వారికి ఆఖరు రోజు: చంద్రబాబు

## పోలీస్ 'శక్తి' యాప్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- మార్కాపురంలో చంద్రబాబు పర్యటన
- మహిళా దినోత్సవం
- మార్కాపురంలో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి
- మార్కాపురం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ రూపొందించిన 'శక్తి' యాప్ ను ఆవిష్కరించారు
- ఏపీ మహిళలకు సీఎం చంద్రబాబు వరాలు– కుట్టుమిషన్లు, ఈ-బైకులు పంపిణీ, అంగన్వాడీలకు గ్రాట్యుటీ






2లో

అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ప్రకాశం జిల్లా మార్కాపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళల స్టాల్స్ ను సందర్శించిన అనంతరం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజవుతుందని హెచ్చరించారు. ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు సంపాదించకపోతే పురుషులు చులకనగా చూస్తారని అన్నారు. ఈ ఏడాదిలో లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేస్తామని చెప్పారు. ఆడబిడ్డలు సంపాదించేందుకే డ్వాక్రా ప్లాట్ ఫామ్ సృష్టించామని వెల్లడించారు. ఇక, తాను రాజకీయాల్లో ఉండడం వల్ల డబ్బు సంపాదించలేకపోయానని... మిగతా..2లో

## మహిళలు అత్యవసర పరిస్థితిలో 181 టోల్ ఫ్రీ సేవలు వినియోగించుకోవాలి



- మహిళా దినోత్సవం
- ఏలూరు సీఆర్ రెడ్డి కాలేజీలో మహిళా దినోత్సవ వేడుకలు
- హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి : ఏలూరులో సీఆర్‌ఆర్ కాలేజిలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలకు ఏపీ పౌర సరఫరాలు, ఆహార శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న నాదెండ్ల మనోహర్ జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. మహిళల ఆర్థికాభివృద్ధి, భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితిలో 181 టోల్ ఫ్రీ సేవలు వినియోగించు కోవాలని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించి మిగతా..2లో

## పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం: నరేంద్ర మోదీ

- క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామన్న మోదీ
- మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్న ప్రధాన మంత్రి
- మహిళలు గ్రామీణ ప్రాంతాల ఆత్మగా అభివర్ణించిన నరేంద్ర మోదీ



వివరాలు 2లో..

న్యూఢిల్లీ : తమ ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చిందని, అందుకే అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మిగతా..2లో

## గుజరాత్ కాంగ్రెస్‌లో కొందరు బీజేపీ కోసం పని చేస్తున్నారు : రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు



- బీజేపీతో కలిసి పనిచేసే వారిని బహిష్కరిస్తామన్న రాహుల్ గాంధీ
- బాధ్యతలు నెరవేర్చనంత వరకు అధికారం ఇవ్వాలని అడగకూడదన్న రాహుల్ గాంధీ
- గుజరాత్ ప్రజలు బీజేపీ 'బీ' టీంను కోరుకోవడం లేదని వ్యాఖ్య

## తెలంగాణ ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలి: ఎంపీల సమావేశంలో భట్టి విక్రమార్క

- తెలంగాణ ఎంపీలతో మల్లు భట్టి విక్రమార్క సమావేశం
- కేంద్రం నుండి రావాల్సిన నిధులపై చర్చ
- హాజరైన అసదుద్దీన్ ఒవైసీ
- బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరు
- కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి మన సమస్యలను వివరించుదామన్న భట్టి



## కరీంనగర్ నుంచి ప్రతిరోజు తిరుపతికి రైలు నడపండి: అశ్వినీ వైష్ణవ్‌కు పొన్నం ప్రభాకర్ లేఖ



భక్తుల రద్దీని దృష్టి పెట్టుకొని రైలును నడపాలని విజ్ఞప్తి

శ్రీవారి దర్శనానికి ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వెళు తున్నారన్న మంత్రి

పదేళ్లుగా రైలు కోసం విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడి

## 'యువత పోరు' పోస్టర్ ఆవిష్కరించిన వైవీ సుబ్బారెడ్డి



2లో

- కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసిందన్న వైసీపీ నేతలు
- ఈ నెల 12న 'యువత పోరు' పేరిట ధర్నా కార్యక్రమం
- కూటమి మోసాలను ఎండగడతామన్న వైవీ సుబ్బారెడ్డి

అమరావతి : ఎన్నికల హామీలను అమలు చేయకుండా యువతను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని వైసీపీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్, నిరుద్యోగ భృతిపై చంద్ర బాబు సర్కారు మాట తప్పిందని మండిపడుతున్నారు.

## నడవలేని స్థితిలో పోసాని.. విజయవాడ కోర్టులో స్టేట్‌మెంట్

2



# ఆరో అభ్యర్థి:
# కాంగ్రెస్ ని దెబ్బ కొట్టే స్కెచ్ తో కేసీఅర్ ?

## ఏపీ తెలంగాణాలలో చెరి అయిదు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికలు జరగనున్నాయి



2లో



- తాజాగా తన ఫాం హౌస్ లో పార్టీ సీనియర్లతో ఇదే విషయం మీద సీరియస్ గా మీటింగ్ పెట్టారు
- ఇక మొత్తం 119 మంది ఎమ్మెల్యేల కోటా నుంచి 5గురు ఎమ్మెల్సీలు
- ఒక్కో ఎమ్మెల్సీ గెలవడానికి 24 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం.
- ఈ నెల 20న తెలంగాణాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయి
- బీఆర్ఎస్ నుంచి రెండో అభ్యర్థిని పోటీకి పెట్టాలన్న తన ఆలోచనను కేసీఆర్ పార్టీ సీనియర్లతో పంచుకున్నారు
- ఈ మీటింగ్ కి కేటీఆర్ హరీష్ రావు, కవిత, తలసాని శ్రీనివాస్ యాదవ్, పువ్వాడ అజయ్ సహా కీలక నేతలు అంతా హాజరయ్యారు.

హైదరాబాద్ : : ఒకేసారి ఏపీ తెలంగాణాలలో చెరి అయిదు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో చూస్తే టీడీపీ కూటమికి అసెంబ్లీలో 164 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. దాంతో సులువుగా అయిదు ఎమ్మెల్సీ సీట్లూ ఆ పార్టీ ఖాతాలో పడ నున్నాయి.

## నూతన దంపతులు ఆదర్శవంతమైన జీవితం గడపాలి...

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నగేష్....





రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: మార్చి 8. నూతన దంపతులు ఆదర్శవంతమైన జీవితం గడపాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి పెద్దపల్లి జిల్లా యైటింక్లైన్ కాలనీలో జరిగిన బొంకూరి చంద్రమౌళి-తిరుమల దంపతుల కుమారుడు విద్యాసాగర్- అఖిలల వివాహ వేడుకలకు తమ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ... దంపతులిద్దరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లుతూ, ఆదర్శవంతమైన జీవితం గడపాలని దీవించారు. ఈ కార్యక్రమంలో సమత ఫౌండేషన్ సభ్యులు దుర్గం. ప్రమీల, దుర్గం. విశ్వనాథ్, దుర్గం. వసంత, ముడిమడుగుల. సురేష్, చీమల. ఆనంద్, రాపెల్లి. కుమార్, గంధం. శంకర్, జిమ్మిడి. అశోక్, జిమ్మిడి. శాంతి కుమార్, చందనగిరి. శివప్రసాద్, ఆత్రం. హరీష్, గూడూరు. లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణానికి మహిళల పాత్ర కీలకం

### ఆదర్శవంతమైన సమాజానికి మహిళలే స్ఫూర్తి

### మహిళా సాధికారిత ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్









రేపల్లె ( జనం రిపోర్టర్ ) : ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో మహిళలు కీలకమైన పాత్ర పోషిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వివిధ రంగాలలో నైపుణ్యం సాధించిన మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు సమాజంలో తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా కుటుంబ బాధ్యతలను చక్కదిద్దుతూ పురుషులకు సేవలందిస్తున్న మణిహారాలని కొనియాడారు. మహిళలు ఎక్కడైతే పూజించబడతారో అక్కడ సిరిసంపదలు వర్ధిల్లుతాయని అన్నారు. నారీ మణుల సేవలతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. 30 సంవత్సరాల క్రితం మన సమాజంలో మహిళ వంటింటికి పరిమితమై ఉందన్నారు. కానీ నేడు మహాశక్తిగా ఎదిగి అన్ని రంగాలలో తనదైన శైలిలో గుర్తింపు పొందారని తెలిపారు. మహిళలు లేని సమాజాన్ని ఊహించలేమని మహిళలు లేకపోతే సమాజం అంధకారమవుతుందని అన్నారు. కుటుంబంలో పిల్లలను పెంచడం, ఇంటిని నిర్మించడంలో, మహిళలు కీలకమైన పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. మహిళలు స్వయం సాధికారత సాధించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాలలో మహిళలకు పెద్దపీట వేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో పొదుపు సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. మే నెల నుండి తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. దీపం పథకం కింద గ్రామీణ ప్రాంత మహిళకు గ్యాస్ కనెక్షన్లు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ అన్నారు. సమాచార పౌర. సంబంధాల శాఖ, మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు 50 వేల రూపాయల సబ్సిడీ రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. వ్యాపార వాణిజ రంగాలలో స్థిరపడే మహిళలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సాయం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. వివక్ష లేని సమాజ స్థాపన మహిళలకు అండగా ఉండాలని లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళల పురోగతికి అనుసరించాల్సిన వ్యూహాలు, వనరులు, ఆర్థిక మూలాలను గుర్తించి విస్తృతంగా, వేగంగా అమలు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ జే.వెంకట మురళి మాట్లాడుతూ మహిళల హక్కులు, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలపై అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేదికగా మారిందని అన్నారు. తమ జీవితాల్లో విజయం సాధిస్తూ, ఇతర మహిళల జీవితాల్లో వెలుగులు నింపి వారిని విజయ తీరాలకు నడిపిస్తున్న మహిళలను గౌరవించడం మన బాధ్యత అని గుర్తుచేశారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, సంయుక్త కలెక్టర్ ప్రకార్, జైన్ జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, జిల్లా వైద్య అధికారి విజయమ్మ ,సర్వ శిక్ష అభియాన్ డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి ఆర్ డి ఓ రామలక్ష్మి, బుడా చైర్మన్ రాజశేఖర్ బాబు, తాసిల్దార్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## కమీషనరేట్ పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు....

### పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం....

### స్త్రీ లేకపోతే సృష్టి లేదు...ప్రతి స్త్రీ ని గౌరవించాలి అడ్మిన్ డీసీపీ సి.రాజు.....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 08. స్త్రీ లేకపోతే సృష్టి లేదు...ప్రతి స్త్రీ ని గౌరవించాలి అని అడ్మిన్ డీసీపీ సి. రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, మహిళా అధికారులు, సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సంధర్భంగా అడ్మిన్ మాట్లాడుతూ.... మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత





స్థాయికి చేరుకుంటున్నారని, దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, కమీషనరేట్ పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస ,వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అడ్మిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, సంపత్ ఆర్ ఎస్ఐ లు ప్రవీణ్, వెంకట్, వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు,హోం గార్డ్స్ పాల్గొన్నారు.

## మహిళల సేవలు వెలకట్టలేనివి జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి









రేపల్లె ( జనం రిపోర్టర్ ) : మహిళల సేవలు వెలకట్ట లేనివవని జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పట్టణంలోని ఎంసీఏ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు వారి హక్కుల కోసం 1980లో అమెరికాలోని న్యూయార్క్ లో ఉద్యమం చేశారని తెలిపారు. 1975 మార్చి 8వ తేదీ నుండి ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆమోదించిందన్నారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని గుర్తు చేశారు. లింగ వివక్షత లేని సమాజం వైపు అడుగులు వేసే దిశగా మహిళలు పురోభివృద్ధి చెందారని తెలిపారు. మహిళలకు పూర్తిస్థాయి భద్రత, ఆరోగ్యం ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు కల్పించబడుతున్నాయని చెప్పారు. కుటుంబం బలపడితే సమాజం బలపడుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరు మహిళా శక్తిని గౌరవించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మార్కాపురంలో నిర్వహిస్తున్నారని జిల్లాలో రేపల్లెలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ మేరకు మహిళలకు జిల్లా వ్యాప్తంగా అందుతున్న వివిధ పథకాలను వివరించారు. జిల్లాలో 1885 అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళలకు ఆరోగ్య రక్షణతో పాటు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కొరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. 5740 మంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందిస్తుండగా 8000 మంది పైచిలుకు బాలింతలకు పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 3,40,000 స్వయం సహాక సంఘాల ద్వారా గ్రూపులో అందిస్తూ మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారంతో మహిళలు బలోపేతం కావాలని సమసమాజ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ మేరకు అంతర్జాతీయం మహిళా దినోత్సవ శ్షుకాంక్షలు తెలిపారు.

## పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకే పి ఫోర్ సర్వే



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకే, ప్రభుత్వం పి ఫోర్ సర్వే నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ జే.వెంకట మురళి తెలిపారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఏర్పాటు చేశారు సర్వే బృందాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యల్ప ఆదాయ వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. పబ్లిక్ ప్రైవేట్ అండ్ పీపుల్స్ పార్టనర్షిప్ అనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక సర్వేకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పి ఫోర్ సర్వే ప్రోగ్రాం ప్రారంభమవుతుందని తెలిపారు. ఇందులో భాగంగా సమాజంలో అత్యల్ప ఆదాయం కలిగిన 20 శాతం కుటుంబాలను గుర్తించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి అమలు చేసే దిశగా కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా టాక్స్ పేయర్స్ ఉద్యోగులు ప్రభుత్వం నుండి జీతభత్యాలు తీసుకునేవారు తదితరులను కాకుండా సమాజంలో అత్యంత పేదరికంలో ఉన్న 20 శాతం కుటుంబాలను గుర్తించి ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందించినదన్నారు. సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గీర్వాణి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ..ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలు అందుకుంటారని ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైనను ఫలించవని, ప్రతి సంవత్సరం ఏదో ఒక ఇతివృత్తం(థీం) తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని,పురుషులకంటే మహిళలు తామేమి తక్కువ కాదని అన్ని రంగాల్లో ముందుండాలని, సమాజంలో వారికి మంచి గుర్తింపు ఇవ్వాలని మహిళల గురించి చాటి చెప్పడం జరిగింది . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత కు తన తోటి ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులందరు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత ,సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన అనూష,వనజ, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## రామగుండం ఎన్టిపిసి, లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 08.రామగుండం ఎన్టిపిసి ఘనంగా ఇ డి సి మిలీనియం హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. సాంప్రదాయ దీపం లైటింగ్ వేడుకతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది, అనంతరం ఎన్టిపిసి గీత్ ,ప్రత్యేక కేక్ కటింగ్ వేడుకలు ఘనంగా మనోహరమైన ప్రదర్శన నిర్వహించారు.డాక్టర్ అర్చన జమ్వాల్ మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించి అరుదైన ప్రదర్శనను అందించారు. ఈ వేడుకలో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించి , ఇక్కడ మహిళా ఉద్యోగులు తమ సమస్యలను వినిపించడానికి, చందన్ కుమార్ సమంతా, ఎడ్ (ఆర్ అండ్ టి) తో నేరుగా మహిళా శ్రామిక శక్తి యొక్క






అంకితభావం, కృషిని లేవనెత్తిన, ప్రశంసించిన సమస్యలను ఆయన ప్రసంగించారు, అందరినీ శ్రేష్ఠత కోసం కృషి చేయమని ప్రోత్సహించారు.సమంత ఉద్యోగుల భద్రతపై ఎన్టిపిసి యొక్క నిబద్ధతను, సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్ధారించడానికి అమలు చేయబడిన వివిధ చర్యలను కూడా నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీలు (ఇఇటి) తో సహా ఎన్టిపిసి (ఆర్ అండ్ టి) వద్ద మొత్తం 51 మంది మహిళా ఉద్యోగుల నుండి పాల్గొనడం జరిగింది. ముఖ్య హాజరైన వారిలో ఎకె త్రిపాఠి, జిఎం (ఓ అండ్ ఎం) రామగుండం, ఎర్ డాష్, జిఎమ్ (ఓ అండ్ ఎం) తెలంగాణ, హెూహర్, సీనియర్



హెచ్ఆర్ అధికారులు, ఇతర విశిష్ట అతిథులు ఉన్నారు.ఈ వేడుక కార్యాలయంలో మహిళల సహకారాన్ని గుర్తించడానికి,లింగ సమానత్వం, సాధికారతను ప్రోత్సహించడానికి ఎన్ టి పి సి యొక్క అంకితభావాన్ని బలోపేతం చేయడానికి ఒక వేదికగా ఉపయోగపడింది.

## శ్రీ వాగ్దేవి పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు




( జనం రిపోర్టర్ ) : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి విద్యా సంస్థల డైరెక్టర్ అంబవరం ఉదయ్ భాస్కర్ రెడ్డి, కరెస్పాండంట్ సుమతి రెడ్డి పాఠశాల మహిళా ఉపాధ్యాయలతో కలిసి ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయలకు ఆటపాటలను ఏర్పాటు చెసి మహిళా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు,స్త్రీ లేకపోతే గమనం లేదు,స్త్రీ లేకపోతే సృష్టిలో జీవమే లేదు.స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని అన్నారు. అలాగే ఆకాశమే హద్దుగాఅన్ని రంగాల్లో శరవేగంగాదూసుకుపోతున్న మహిళలకుఅంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కేక్ కట్ చెసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలీపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.




## మహిళ సాధికారికత అత్యవసరం.




పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా శనివారం పొన్నూరు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సెంటర్ లో దళిత-బహుజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎద్దు శామ్యూల్ రాజ్ హాజరై ప్రసంగించారు.ఈ సమావేశంలో శామ్యూల్ రాజ్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం, పని గంటలు కుదింపు, పని ప్రదేశాల్లో సరైన సౌకర్యాల కల్పన, మహిళలకు ఓటు హక్కు ప్రధాన డిమాండ్లతో 1908లో చీకాగో లో సుమారు 15 వేలమంది మహిళలు చేసిన పోరాటంతో మొదలు అనేక దేశాల్లో జరిగిన మహిళా పోరాటాలకు నిదర్శనంగా 1914లో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకోవడం గమనార్హం అన్నారు.భారత దేశంలో అవే మహిళా హక్కుల కోసం ఎవరూ పోరాటాలు చేయకుండా, మహిలందరి తరపున పోరాడి శ్రామిక చట్టాలు, సమాన పనికి సమాన వేతనం, పనిగంటల తగ్గింపు, మహిళా ఓటు హక్కు కల్పించిన మెస్సయ్యా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా లింగ బేధాలు ర్యాంకింగ్ లో 139 దేశాల్లో భారత్ 137వ స్థానంలో ఉండడం సిగ్గుచేటు. ప్రపంచ ఆర్థిక ఫోరం నివేదిక ప్రకారం ఈరోజుకీరోజు మహిళా సమానత్వం కోసం సంపూర్ణ చర్యలు తీసుకున్నా లింగ సమానత్వాన్ని సాధించడానికి 2158 వరకూ సాదించలేమని చెప్తుంది. నాటి గుజరాత్ నుండి నేటి మణిపూర్ వరకూ ఏ అల్లర్లు జరిగినా మొదట దాడికి గురౌతుంది మహిళలే. నాటి గుజరాత్ అల్లర్ల సమయంలో పాలకుడు మోడీ, నేటి మణిపూర్ దాడుల సమయంలో పాలకుడు మోడీనే కావడం బీజేపీ మహిళలపట్ల వ్యవహరిస్తున్న తీరు ప్రజలు అర్ధంచేసుకోవాలని. మహిళా సాధికారితకు రాజ్యాంగంలో హక్కులు కల్పించినా అమలులో తీసికట్టుగా ఉందని ప్రముఖ న్యాయవాది పి.సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప బహుజన సంఘాల నాయకులు మాట్లాడారు.కులనిర్మూలన పోరాట సమితి నాయకులు మన్నెం కిషోర్, తోడేటి శ్రీనివాసరావు, కోట కిషోర్ ఇంకా వి.రాంబాబు, బి. ప్రకాష్, బి. వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, రాజేంద్ర, మేరుగు రాజు, విజయ్ కుమార్, యడ్ల వందనం, సన్నీ, మున్ని, అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా



కుత్బుల్లాపూర్ ( జనం రిపోర్టర్ ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం తిరుమల హిల్స్ కాలనీ వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం తిరుమల హిల్స్ కాలనీ రోడ్లు మరియు కాలనీ మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరించాలని కాలనీ వారు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు తిరుమల హిల్స్ కాలనీ అధ్యక్షులు గంగుల అంజలి యాదవ్, రాఘవ , సాంబశివ రావు, రాజు, అశోక్, మౌనిక, ప్రసన్న, స్వాతి, సంధ్య, శ్రీదేవి, రోహిణి, మహాదేవపురం కాలనీ అధక్షులు వెంకట్ రెడ్డి, రామ్ చందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, అజయ్, గఫ్ఫార్ , చాంద్, శ్రీనివాస్, చారీ , మహేష్ పాల్గొన్నారు

# మహిళలే జగతికి మూలం



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ): అంతర్జాతీయ శ్రామీక మహిళ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో శ్రామీక మహిళ దినోత్సవాన్ని డిబిఎఫ్ రాష్ట్ర



మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ అద్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించుకొని 35 మంది మహిళలకు చీరల పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర అద్యక్షులు రౌతు రమేష్ కుమార్,రాష్ట్ర ఉపాద్యాక్షులు చుంచు రాజేందర్ , జిల్లా కార్యదర్శులు మేకల అనిత,చుంచు నరేష్,లత,మరియ తదితరులు పాల్గోన్నారు.

# పట్టణ పేదరిక నిర్మూలనకు మహిళలది మహొన్నత పాత్ర.కమిషనర్ రమేష్ బాబు



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : పట్టణ పేదరిక నిర్మూలనకు మహిళల ది మహొన్నత పాత్ర అని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పట్టణ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం మెప్మా సంస్థను స్థాపించిందన్నారు. ఈ సంస్థ కార్యకలాపాలలో మహిళా మణుల పాత్ర శిఖరాగ్రం అన్నారు. వివిధ హోదాల్లో ఇక్కడ పనిచేస్తున్న మహిళలు ఎంతో సమయస్ఫూర్తి, చాకచక్యంతో విధులను నిర్వహిస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని వెల్లడించారు. వృత్తిలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఎంతో ఓర్పు సహనంతో ఎదుర్కొంటూ విజయం సాధిస్తూ ముందుకు వెళుతున్నారని కితాబు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రతి మహిళకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఎం హనుమా నాయక్ , మహిళా సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను సన్మానించిన ఎమ్మెల్యే నాగరాజు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ దినోత్సవం సందర్భంగా నేడు హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు మహిళలతో కలసి కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఅనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూప్రతి మహిళా శక్తి ధీరత్వం, వీరత్వం ,మాతృత్వం కలగిన ఒక ధృడమైన బలం గల



మహిళా తెలంగాణ ఉజ్జ్వల భవిష్యత్తు మన మహిళలలే.ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళా సాధికారత దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్తుంది. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ,కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి మిషన్ -2025 ఆర్టీసీ లో మహిళా సమైక్య సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి ద్వారా బస్సులకు యజమానులను చేసి వారిలో ఆర్థిక వృద్ధి సాధించడం. ఇలా ఎన్నో పథకాలతో తెలంగాణ లో ఇందిరమ్మ ప్రభుత్వం మహిళా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తూ దేశానికి తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుంది.ఈ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ నా శుభాకాంక్షలు అభినందనలు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు....

# మహిళలు సమాజానికి వెన్నుముక

బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : మహిళలు సమాజానికి వెన్నుము క లాంటి వారిని రాష్ట్ర సమాచారపౌర సంబంధాల,గృహ నిర్మాణశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం రేపల్లె పట్టణంలోని ఎం.సీ.ఏ హాల్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఇన్ ఛార్జ్ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్ ఛార్జి మంత్రి మాట్లాడు తూఅమెరికాలో 15వేల మంది మహిళలు కొన్ని నెలల పాటు పోరాడిన ఫలితంగా మహిళలు మార్చి 8వ తేదీని మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. మహిళలు పురుషుల కంటే దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా రని బాగా అభివృద్ధి చెందాలని ఆయన తెలియజేశారు. మహిళలు పొలంపనులు చేసుకునే స్థాయి నుండి కార్పొరేట్ ఆఫీసులు నిర్వహించే స్థాయికి చేరారని ఆయన అన్నారు. రాష్ట్రంలో వివక్షత లేని సమాజం నిర్మాణానికి మహిళలు కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలని లక్ష్యంతో పనిచేస్తు న్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో తల్లిదండ్రులు ఆడపిల్లలను చదివించి వారి జీవితాలను చక్కగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందించ డానికి చర్యలు తీసు కుంటున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో నవంబర్ నుండి 80 లక్షల మంది మహిళలకు 35 వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలు అందించడానికి లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియ జేశారు.రాష్ట్రం లోదీపం-2 పథకాన్ని అమలు చేస్తున్నా మన్నారు. సంవత్సరానికి మూడు ఉచితం గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఇవ్వడానికి చర్యలు



తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో 65 లక్షల మందికి పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 9వేల కోట్ల రూపాయలతో తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే అన్న క్యాంటీన్లు, దీపం పథకాలను, పెన్షన్లు కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని గత ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి భార్య భువనేశ్వరి అధైర్య పడకుండా నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చెప్పడానికి ఎప్పుడు ఇంటి నుండి బయటకు రాని ఆమె బయటికి వచ్చి ప్రజల సహకార%శీ%తో పోరాటాలు చేయడం జరిగిందని మంత్రి చెప్పారు. భువనేశ్వరి అమ్మకు తోడుగా వేలాది మంది ప్రజలు గ్రామలు,పట్టణాల నుండి సహకారం అందించి ఆమెకు తోడుగా నిలిచారన్నారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసంనారా చంద్రబాబునాయుడు అనేక కార్యక్రమాలు చేపట్టారు అన్నారు. సమాజానికి మహిళలు అపారమైన సేవలు అందించారని వారిని ప్రతిరోజు గౌరవించాల ని ఆయన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 592 స్వయం సహాయక సంఘాలకు 13.6 కోట్ల రూపాయల మెగా చెక్కును రాష్ట్ర మంత్రులు మహిళలకు పంపిణీ చేశారు. పీ.ఎం.ఈ.జీ.పి కార్యక్రమం క్రింద 75 స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 95 లక్షల రూపాయల చెక్కునుమహిళలకు మంత్రులు అందజేశారు. రేపల్లె మెప్మా ద్వారా 169 స్వయం సహాయక సంఘాలకు 13.5 కోట్ల రూపాయల చెక్కును మంత్రులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 33 మంది మహిళలను రాష్ట్ర మంత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, నెడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యాల రావు, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రాజశేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖష్ జైన్, రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్. రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని కాపాడి కార్పొరేట్ రంగాన్ని వ్యతిరేకించండి



పెదకాకాని(జనం రిపోర్టర్) :పెదకాకాని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతు కౌలు రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక కూలీ రైతు సంఘాల పిలుపు మేరకు ఈనెల 10వ తేదీ నాడు ఉదయం 10 గంటలకు రాష్ట్ర వ్యవసాయ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం 2021లో ఢిల్లీ రైతు ఉద్యమ విరమణ సందర్భంగా %ాఖవీ% నాయకత్వానికి వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా ద్రోహం చేసి మద్దతు ధరలు, రైతులకు ఆర్థిక తోడ్పాటు వంటి అంశాలతో కేంద్ర ప్రభుత్వమే నియమించిన పార్లమెంటరీ కమిటీ చేసిన సూచనలు అమలుపరిచేందుకు సిద్ధం కాలేదన్నారు విద్యుత్ సవరణ చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలనుకుంటున్నదన్నారు మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి మరొక మూడు పథకాలను రూపొందించి రైతుల అజమాయిసీలో ఉన్న ప్రాథమిక సహకార సంఘాలను పాడి రైతుల సహకార సంఘములను మత్స్యకార సహకార సంఘాలను పెట్టుబడిదారులకు అప్పగించేందుకు చట్టం చేసిందన్నారు డిజిటల్ అగ్రి మిషన్ పేరుతో 11 కోట్ల మంది రైతులను కార్పొరేట్ కంపెనీల గొడుగు కిందకు చేర్చడానికి పథకము రూపొందించిందన్నారు నేషనల్ ఫ్రైమ్ వర్క్ పాలసీ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్ పేరుతో కార్పొరేటర్లకు అనుకూలంగా మార్కెట్ చట్టాలలో సవరణ తీసుకొచ్చిందన్నారు ఈ చట్టాల ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానమే ఉండదు ఎన్ని వడి దుడుకులు వచ్చిన ప్రభుత్వం కొనుగోలు చేయదన్నారు ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం కేంద్రం చేస్తున్న అన్ని రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేస్తున్నదని ప్రజలకు నష్టమైన సెకీ ఒప్పందాన్ని అమలు చేస్తున్నది. రైతులతో పాటు సకల విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు యాక్సిస్ పెట్టగాన్ తదితర సోలార్ కంపెనీలకు రైతుల భూములను 30 సంవత్సరాలకు లీజుకు ఇస్తున్నదన్నారు వారి వద్ద యూనిట్కు 3:13 పైసలకు కొనేందుకు ఒప్పందం చేసుకున్నదన్నారు ఈ ఏడాది మిర్చి కంది జొన్న మొక్కజొన్న పత్తి టమోటా ఉల్లి సెనగ పొగాకు వంటి అన్ని పంటలకు ధరలు పతనమై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు వైట్బర్లీ పొగాకు కొనటం కుదరదని పొగాకు బోర్డు తెగే చెబుతున్నదని జీడిమామిడి మామిడి ధర పడిపోయి సుబాబులు జామాయిల్ ధరలు రోజురోజుకు పడిపోతున్నాయన్నారు మిర్చికి ప్రకటించిన ధరల వ్యత్యాశ పథకం రైతులకు ఏమాత్రం ప్రయోజనం కాదన్నారు ధాన్యానికి పొరుగు రాష్ట్రాలు బోనస్ ఇస్తున్నా మన రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఇవ్వడం లేదన్నారు ఆరు లక్షల ఎకరాలలో మామిడి తోటలలో ఎర్రనల్లి పడిపూత రాలిపోతున్నా ఆదుకునే చర్యలు లేవన్నారు గత ఏడాది బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు 15వేల కోట్ల రూపాయలు కేటాయించిన నిధులు విడుదల చేయలేదన్నారు ఏ ప్రాజెక్టు పనులు సాగటం లేదని సాగునీటి ప్రాజెక్టులు పంట కాలువలు డ్రైన్ల నిర్వహణ ప్రైవేట్ సంస్థలకు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు వచ్చే రహదారులకు టోల్ గేట్లు పెడతామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు ఉచిత పంటల బీమా రద్దుచేసి అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు ప్రకటించి ఇంతవరకు ఇవ్వనే లేదన్నారు, కనుక గుంటూరు జిల్లాలోని రైతు కౌలు రైతులందరూ 10వ తేదీ సోమవారం నాడు దేశవ్యాప్తంగా జరిగే మహా ధర్నా లో భాగంగా గుంటూరు చుట్టుగుంట వద్ద గల వ్యవసాయ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించబడుతుంది కనుక రైతులందరూ హాజరై జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి జగన్నాథం పుప్పాల సత్యనారాయణ (బుజ్జి) చంటి వెంకటేశ్వర్లు సాంబశివరావు ఎల్లారావు పున్నారావు తదితరులు పాల్గొన్నారు

# స్త్రీరస్తు...శుభమస్తు.. ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

సెయింట్ జూడ్స్ పాఠశాలలో నిర్వహణ

ఉత్సాహంగా పాల్గొన్న నారీమణి..!!

విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో కేక్ కట్ చేసిన ప్రిన్సిపాల్..!!

వనితలకు క్రీడా పోటీలు నిర్వహించిన పాఠశాల యాజమాన్యం

ఆనందోత్సవంగా గడిపిన మహిళలు విద్యార్థులు..!!

ప్రిన్సిపల్ ఉషారానికి జ్ఞాపకార్థంగా ఫోటో అందించిన ఉపాధ్యాయ బృందం

మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మహిళలు అత్యంత శక్తివంతులు

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి..!!









వికారాబాద్ జిల్లా ప్రతినిధి :(జనం రిపోర్టర్) : స్త్రీరస్తు శుభమస్తు అంటూ సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలలో శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాంతి జ్యోతి, షీలా స్నేహలత రిటైర్డ్ టీచర్ సెయింట్ జూడ్స్ హై స్కూల్ వారు పాల్గొన్నారు. ముఖ్య అతిథుల విద్యార్థిని విద్యార్థుల మరియు



తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవ సందర్భంగా నారీమణులకు పాఠశాల ఆవరణంలో పోటీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఆనందహేళలో గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాల్యంలో బాల బాలికలకు ఎదురైన ఇబ్బందులను ఒడిదుడుకులను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొరాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు జీవితంలో ఎదురయ్యే సమస్యలను దీటుగా ఎదుర్కొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. మహిళలు చైతన్యవంతులై ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి ఆశించిన లక్ష్యాలను సాధించాలని ఉషారాణి అన్నారు. మహిళలకు అన్ని విధాలుగా సమాజంలో పురుషులకు సమానంగా స్త్రీలు పోటీపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉషారాణి సూచించారు. ఇప్పుడున్న సమాజంలో ప్రపంచంలో సగభాగానికి పైన మహిళలే ఉన్నారని ఎన్నో రంగాలలో ముందుండి స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ల ద్వారా ఎన్నో అవకాశాలను కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చైతన్యంతో ముందుకెళ్తే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని ఉషారాణి తెలిపారు. మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ముందుకెళ్లాలని గతంలో మహిళలు చదువుకు ఆదరణకు దూరంగా ఉండేవారు కాలం మారినకొద్దీ పురుషులతో సమానంగా పోటీపడి ప్రతి రంగంలో ముందు ఉండాలన్నారు. సృష్టికి మూలమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మగవాళ్ళకి దీటుగా అన్ని రంగాలలో రాణించాలని కోరుతున్నాను అన్నారు. మహిళలు గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు మహిళలు మరిన్ని పదవులు ఆశించాలని కోరారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో.. అక్కడ దేవతలు కొలువై ఉంటారని ఎక్కడ స్త్రీలు గౌరవింపబడరో అక్కడ సత్కర్మలకు విలువ ఉండదని ఆమె గుర్తు చేశారు. అనంతరం పాఠశాలలో మహిళలకు నిర్వహించిన పోటీల్లో విజయం సాధించిన మహిళా మణులకు బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదగా ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంబంబ్బ లో పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ దాస్యం వినయ్ భాస్కర్



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) :58వ డివిజన్‌లో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రోజున శాలువాతో సన్మానించారు. బహుమతులు అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మహిళా సాధికారతకు సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారుమహిళల రక్షణకు ప్రతీ ఒక్కరూ కంకణబద్దులు కావాలని కోరారుకాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఓట్లు దండుకొని వారిని మోసం చేసిందని అన్నారు.ప్రతినెల మహిళలకు 2500 ఇస్తానన్నారు.ఏడాదిన్నర అయింది 2500 ఏవి అని మహిళలు ఎదురు చూస్తున్నారు. వృద్ధులకు 4000 పెన్షన్ ఇస్తా అన్నారు, వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తా అన్నారు ఏమైంది.పెరిగిన పెన్షన్ ఎప్పుడు వస్తుందని ఆయా వర్గాలు ఎదురుచూస్తున్నారు.500 కే గ్యాస్ సిలిండర్ అని హామీ ఇచ్చారు... ఆ హామీ అమలు అతిగతి లేదుకోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తా అన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తా అన్నారు ఏవీ అమలు చేయడం లేదుకానీ కేసీఆర్ హయాంలో వృద్ధుల పెన్షన్ 200 కాస్తా 2000 అయింది బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం జరిగింది సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెట్టించడం జరిగింది కేసీఆర్ కిట్టు పేరిట బాబు పుడితే 12000 అమ్మాయి పుడితే 13000 ఆర్థిక సాయం చేయడం జరిగింది ఆడపిల్ల పెళ్లి కోసం కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి లక్ష 16లు అందించడం జరిగింది చదువుకునే ఆడపిల్లలకు ప్రత్యేక బాలికల గురుకులాలు ఏర్పాటు చేయడం జరిగింది బాలింతలను గర్భిణీలను ఆసుపత్రికి తీసుకురావడం ప్రసవానంతరం 104 నెంబర్ వాహనం ద్వారా ఇంటికి చేర్చడం వంటి మహోన్నత కార్యక్రమాలను మహిళల కోసం చేపట్టడం జరిగింది మహిళల సాధికారత కోసం వి హబ్ ను ప్రారంభించి ఎంతో మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం జరిగింది మహిళలకు వడ్డీ రేని రుణాలు అందించడం జరిగింది మహిళ పారిశ్రామికవేత్తలకు 30% రాయితులు కల్పించడం జరిగింది స్థానిక సంస్థల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేయడం జరిగిందికార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇమ్మడి లోహితా రాజు, నాయకులు పులి రజినీకాంత్, కొండపాక రఘు, స్నేహిత్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాజ్యసభ సభ్యురాలు

## టి రత్నాబాయి ని సన్మానించిన ఎమ్మెల్యే శిరీషా దేవి



రాజవొమ్మంగి,రంపచోడవరర(జనం రిపోర్టర్) :అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రంపచోడవరంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ మాజీ రాజ్యసభ సభ్యులు,మాజీ శాసనమండలి సభ్యులైన టి. రత్నాబాయి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా రత్నాబాయి ని పుష్పగుచ్చం అందజేసి దుస్సాలువాతో సన్మానించారు అలాగే ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పెంటపాటి అనంత మోహన్,వై నిరంజనీదేవి,చోటు,ఎస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# 57 మందికి కంటి వైద్య పరీక్షలు10 మందికి కంటి ఆపరేషన్లు





రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం పి హెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ సుష్మా అధ్యక్షతన విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారిని డాక్టర్ సుష్మా మాట్లాడుతూ ఈ శిబిరంలో 57 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని,10 మందికి కంటి ఆపరేషన్లు నిమిత్తం విజయనగరం పుష్పగిరి కంటి హాస్పిటల్ కు తీసుకెళ్లుట జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమం అనంతరం పి హెచ్ సి ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈకార్యక్రమంలో పి హెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ నిధులతో అమరచింతలో ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) :అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని ఏడవ వార్డులో పాలమూరు ఎంపీ డీకే అరుణ నిధులతో శనివారం బిజెపి నాయకులు కాలనీలో ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల, రూరల్ అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ మంగ లావణ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఏడవ వార్డులో వెలుగులు లేక కాలనీవాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని డీకే అరుణకు విషయాన్ని తెలిపామని అన్నారు. స్పందించిన ఎంపీ తన నిధుల నుండి రెండు లక్షల కేటాయించగా కాలనీలో ఐమాస్ లైట్స్ ఏర్పాటును పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. వార్డులో ఐమాక్స్ లైట్స్ కోసం ఆమె రెండు లక్షలు కేటాయించినట్లు లావణ్య తెలిపారు. బీసీ కాలనీలోని ఏడవ వార్డులో ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు చేసిన ఎంపీటీకే అరుణకు కాలనీవాసులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మంగ అంజి, పారుపల్లి సురేష్ తో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి నారీ శక్తి కీలకం

## పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర చాలా ముఖ్యం ఇంటింటా మహిళామణులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు : ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ(జనం రిపోర్టర్) :జిల్లాను అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి దిశగా నడిపించే టీం ఎన్‌టీఆర్‌లో నారీశక్తి కీలకమని.. పేదరిక నిర్మూలనలోనూ మహిళల పాత్ర చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు సుమారు రెండువేల మందితో పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 3కే రన్ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, డీసీపీలు గౌతమిషాలి, కేజీవీ సరిత,



తిరుమలేశ్వరరెడ్డి, ఏబీటీఎస్ ఉదయరాణి, కృష్ణమూర్తి నాయుడు, వివిధ శాఖల అధికారులు, కళాశాలల విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థుల డప్పు కళా ప్రదర్శన, చిన్నారుల స్కేటింగ్, మహిళా పోలీస్ (డ్రోన్ పైలెట్స్) డ్రోన్ షోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన పోలీస్ కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల సాకారానికి మహిళల పాత్ర చాలా ముఖ్యమన్నారు. పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ పార్టనర్‌షిప్ (పీ4) ద్వారా పేదరిక నిర్మూలనకూ మహిళల భాగస్వామ్యం కీలకమన్నారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలనేది ముఖ్యమంత్రి నినాదమని.. ఆ పారిశ్రామికవేత్త మహిళే కావాలని పేర్కొన్నారు.పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మహిళా శక్తి ఎంత గొప్పగా ముందుకు వెళ్తుందనే దానికి గత వారం రోజులుగా జరుగుతున్న కార్యక్రమాలు నిదర్శనమని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో వారం రోజులుగా పండగలా మహిళా దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయన్నారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఔన్నత్యాన్ని గుర్తించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిని ప్రగతి పథంలో నడిపిస్తూ గౌరవం కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పోలీస్ శాఖ మహిళల భద్రతకు నిరంతరం కృషి చేస్తోందని.. ముఖ్యమంత్రి శక్తి అనే ఒక మొబైల్ అప్లికేషన్‌ను కూడా ఆవిష్కరించడం జరుగుతోందన్నారు.డీసీపీ గౌతమి షాలి మాట్లాడుతూ ప్రస్తుతం చదువు, ఉద్యోగం.. ఇలా ఎందులోనైనా అందరూ సమానమేనని, ప్రతిఒక్కరూ ఎదుటివారితో గౌరవంగా మెలగాల్సిన అవసరముందన్నారు. మహిళలు విద్యతో పాటు పెయింటింగ్, రీడింగ్ వంటి మంచి అలవాట్లకు కూడా చేరువకావాలన్నారు. డీసీపీ కేజీవీ సరిత మాట్లాడుతూ... 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి నినాదంగా లింగ సమానత్వం కోసం వేగవంతమైన కార్యాచరణ ఉందని.. ఇందుకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ నిదర్శనమని పేర్కొన్నారు. భద్రమైన వాతావరణం లక్ష్యంగా పోలీస్ కమిషనరేట్ భిన్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా స్టేడియం నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. అధికారులతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అక్కడ నుండి బెంజ్ సర్కిల్ వరకు ర్యాలీగా నడుచుకుంటూ వెళ్లి బెంజ్ సర్కిల్ వద్ద మహిళా పోలీసుల డ్రోన్ షోను తిలకించడం జరిగింది.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, వివిధ శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.
(డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్‌టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

# మహిళల్లోనే వైవిధ్యమైన నాయకత్వ లక్షణాలు..

## ఇస్రో హెచ్‌క్యూ డెప్యూటీ డైరెక్టర్ నిరుపమ తివారి.



పొన్నూరు ✓(జనం రిపోర్టర్) :మహిళల్లోనే వైవిధ్యమైన నాయకత్వ లక్షణాలు ఉంటాయని ఇస్రో హెచ్‌క్యూ డెప్యూటీ డైరెక్టర్ నిరుపమ తివారి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది మహిళా దినోత్సవ వేడుకలను "యాక్సలరేట్ యాక్షన్" అనే ఇతివృత్తంతో నిర్వహించారు. లిలికార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బెంగళూరులోని ఇస్రో హెచ్‌క్యూ డెప్యూటీ డైరెక్టర్ నిరుపమ తివారి మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళలు నడుపుతున్న విప్లవాత్మక మార్పులు మరియు వారి ప్రతిభను ప్రజలకు తెలియజేయడం ఈ ఉత్సవాల ప్రధాన లక్ష్యమన్నారు. విద్య, ఆరోగ్యం, విజ్ఞానం, మరియు అన్ని రంగాల్లో మహిళలకు అవగాహన పెంచడానికి అంకితమైన ఈ కార్యక్రమాలు మహిళల ప్రతిభను ప్రపంచానికి అందించడం లక్ష్యంగా ఉంటాయన్నారు.కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన రిపబ్లిక్ ఆఫ్ జింబాబ్వే ప్రెసిడెన్షియల్ అండ్ నేషనల్ స్కాలర్‌షిప్స్ డిపార్ట్‌మెంట్ ఆఫీస్ ప్రెసిడెంట్ అండ్ కేబినెట్ చీఫ్ డైరెక్టర్ డాక్టర్ వాడ్జనాని కచేరే మాట్లాడుతూ మహిళలు తమ గమ్యాలను చేరుకోవడంలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిపాదనలలో మహిళలు ముందంజలో ఉన్నారని, అనేక విభాగాలలో మహిళలు, ఆంగ్ల విద్య, శాస్త్ర సాంకేతికత, ఆరోగ్యం, సామాజిక సేవ, కళలు మరియు ఇతర రంగాలలో తమ సత్తా చాటుతున్నారని వెల్లడించారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన నవభారత్ కో%-%ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ యార్లగడ్డ త్రిపురాంబ మాట్లాడుతూ మహిళలు అవకాశాల కోసం ఎవరి కోసమో ఎదురుచూడొద్దని, విజ్ఞానం, నైపుణ్యం పెంచుకుంటే స్త్రీలు ఏదైనా సాధించొచ్చని పేర్కొన్నారు. ఎందరో మహిళలు దేశ నాయకులుగా చరిత్ర సృష్టిస్తూ, జాతి దశను, దిశను మార్చేస్తున్నారని తెలిపారు. స్త్రీలు స్వతహాగా శక్తి స్వరూపులని తెలియజేసారు.లిలికార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఎన్‌జీవో సోషల్ యాక్టివిస్ట్ రంగనాయకమ్మ మాట్లాడుతూ మహిళలు జీవితంలోను, సమాజంలోని సమస్యలపై గట్టిగా పోరాడాలని తెలిపారు. మహిళలు ఎప్పుడూ కూడా తమ భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. తమ బలాలను పెంచుకుంటూ బలహీనతలను అధిగమించాలన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, అధ్యాపకులకు బహుమతులను అందజేసారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్) :మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఎదగాలని రాజవొమ్మంగి మండల ఎంఇఓలు సత్యనారాయణ దొర,టి సూరారెడ్డి అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల ఎంఇఓ కార్యాలయం వద్ద మహిళా ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఫారెస్ట్ రేంజ్ అధికారిని గుమ్మడి ఉషారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు తొలుత సావిత్రి బాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మహిళా ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో ఆటపాటలు ఆకట్టుకున్నాయి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గుమ్మడి ఉషారాణి చేతులు మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం మండల అసోసియేట్ సహాయ మహిళ అధ్యక్షురాలు కోడూరి లోవరాజు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్లు బీరబోయిన వెంకట లక్ష్మి,చోడి రాధా,యుటిఎఫ్ మండల మహిళ కార్యదర్శి తాడే వీర వెంకట ప్రసన్న,యుటిఎఫ్ మండల కార్యదర్శి మిరియాల సత్యవతి,సీనియర్ మహిళా ఉపాధ్యాయులు చోడి జోగరత్నం,తీగల నూకరత్నం,సిపిఎస్ మహిళా కన్వీనర్ రెడ్డి లక్ష్మి,అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి వీ సుబ్బారావు,కానేం శ్రీను,అసోసియేట్ గొలగాని శ్రీను,జిల్లా కార్యదర్శి మిరియాల రమేష్,కుటుంబ సంక్షేమ డైరెక్టర్ పైడిమల్లి,జిల్లా కౌన్సిలర్ పొట్టబోయిన రమణ మండలంలో వివిధ పాఠశాలల మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వివిఐటిలో " వైర్, కేబుల్స్ తయారీ "పై సదస్సు



పెదకాకాని(జనం రిపోర్టర్) :వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించేందుకు, పరిశ్రమలు మరియు విద్యాసంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించబడిన " ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ "లో భాగంగా ఎలక్ట్రికల్ కేబుల్స్, వైర్ తయారీ మరియు ఉపాధి అవకాశాల పై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హెర్లిన్ ప్రొడక్ట్స్ అండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పల్లె సోమేశ్వర రెడ్డి హాజరయ్యారు. ఈ సదస్సులో సోమేశ్వర రెడ్డి మాట్లడుతూ వైర్ డ్రాయిండ్ పరిశ్రమలలో విస్తృత అవకాశాలు ఉన్నాయని విద్యార్థులకు తెలిపారు. వైర్ డ్రాయింగ్ పరిశ్రమలోని తయారీ, నాణ్యత, భద్రత విభాగాలలో విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు విద్యార్థులు సన్నద్ధం కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ డా౹౹ కె. గిరిబాబు, డైరెక్టర్ రావెల నవీన్, మెకానికల్ విభాగాధిపతి డా?టి. శ్రీనివాసరావు ఈఈఈ విభాగాధిపతి డా౹౹ ఎ.వి. సరేష్ బాబు అధ్యాపకులు పాల్గొన్నారు.

# మహిళా శక్తితోనే మానవజాతికి మనుగడ



కరీంనగర్,(జనం రిపోర్టర్) :మహిళలతోనే మానవ శక్తి మనుగడ సాగిస్తుందని మహిళలే లేకుంటే ఈ విశ్వం కనుమరుగైపోతుందని మహిళలు చైతన్య దీపికలని పలువురు వక్తలు పేర్కొన్నారు.నగరంలోని స్థానిక గణాంక భవన్లో స్టేట్ టీచర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ....అమ్మాయిలకు అబ్బాయిలతో సమానంగా ఇంటి నుండే స్వేచ్ఛ, సమానత్వం లాంటి అవకాశాలు కల్పించబడాలని మహిళలు అన్ని రంగాలలో పురోగతి సాధించి అవకాశాలను అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు.శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండడం వల్లనే పని ఒత్తిడిని జయించగలుగుతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్ , కట్టా రవీంద్ర చారి, జిల్లా ఆర్థిక కార్యదర్శి గుండా శ్రీనివాస్ రాష్ట్ర బాధ్యులు కొట్టె లక్ష్మణరావు వెలిచాల వెంకటస్వామి, ఎనగంటి బాలాజీ, ప్రధానోపాధ్యాయులు సుద్దాల శోభారాణి, చంద్రకళ, మహిళాఉపాధ్యాయులు వసుంధర, హేమలత, మంజుల, రజిత, లహరి, సునంద ,శిరీష ,ప్రవీణ , సుమేరా , అర్షియా ఫిర్దౌస్ లతో పాటు నాయకులు వివేకానంద చారి, నాం పవన్, బందెల్లి రాజు, మాధవస్వామి, అన్వర్, శ్రీనివాస్ గోలి సతీష్ , రామకృష్ణ, రసూల్, విజిగిరి రవీందర్, కందుకూరి శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ హాస్పటల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా






పెదకాకాని(జనం రిపోర్టర్) :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెదకాకాని వై జంక్షన్ వద్ద ఉన్నటువంటి శ్రీ రాజరాజేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరం నందు పలు రకాల అనారోగ్యాలకి ఉచిత ఓపి ఎక్సరేలు రక్తపరీక్షలు ఈసీజీ లాంటివి ఉచిత వైద్య పరీక్షలు చేశారు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల అటువంటి అనేకమంది మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పలువురు వైద్య నిపుణులు డాక్టర్లు మాట్లాడుతూ పలు రకాల ఆరోగ్య సమస్యలకు సలహాలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ సృజన గైనకాలజిస్ట్, డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు మెడికల్ సూపర్ ఇంటెండెంట్, డాక్టర్ రామలింగేశ్వర రావు జనరల్ సర్జన్, డాక్టర్ సౌమ్య నర్సింగ్ సూపర్ ఇంటెండెంట్, బత్తుల మోహన్ జనరల్ మేనేజర్ మరియు రాజరాజేశ్వరి ఆసుపత్రి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని వైద్య సేవలు అందించారు

## వివేక పబ్లిక్ స్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




మొగల్తూరు (జనం రిపోర్టర్) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం వివేక ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బొమ్మిడి సునీత నాయకర్, ఎంపీపీ అందె సూర్యవతీ భుజంగరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు, మహిళలు చదువు కుంటేనే దేశాభివృద్ధి అవుతుందని అన్నారు. అనంతరం మండలం లోని మహిళ ప్రజా ప్రతినిధులు ను,అధికారులను ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు వివేక స్కూలు కరస్పాండెంట్ ఉండవల్లి గీతా రాంబాబు లు అభినందనలు తెలియజేశారు.




## నవాబు పేట్ బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిపిన

### అంతర్జాతీయ మహిళ దినోత్సవం

**నూతనంగా బి ఆర్ఎస్ మహిళా మండల కమిటీ ఎన్నిక..!! బి ఆర్ఎస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలుగా ఎన్నికైన లింగంపల్లి గ్రామానికి చెందిన....రాణి గౌడ్..!!**

**బి ఆర్ ఎస్ మండలపార్టీఅధ్యక్షులుఅంతమొల్ల దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్):నవాబు పేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుఅంతమొల్ల దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా నవాబుపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ మహిళ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బి ఆర్ఎస్ పార్టీ మండల మహిళా కమిటీ అధ్యక్షురాలుగా లింగంపల్లి గ్రామానికి చెందినరాణి గౌడ్, మహిళా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా పులుమామిడి గ్రామానికి చెందిన లక్ష్మ గళ్ళ పుష్పలత ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా మేనేపల్లి చెందిన అనిత,ప్రధాన కార్యదర్శిగా పులుమామిడీ గ్రామానికి చెందినమహిళా ఉపాధ్యక్షురాలుగా నర్సమ్మ, నవాబుపేట్, జంగమ్మ ఎల్లకొండ, కోశాధికారిగా యాదమ్మ యత్రాజుపల్లి, కార్యదర్శిగా అనంత కేశవపల్లి,లక్ష్మి మినపల్లి కలాన్, హనుమమ్మ మాదారం, అధికార ప్రతినిధిగా లక్ష్మి గేట్ వనంపల్లి, ప్రచార కార్యదర్శిగా సత్యమ్మ మాదారం ను ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా నూతనంగా ఏర్పడిన బిఆర్ఎస్ పార్టీ మహిళా కమిటీ అధ్యక్షురాలు రాణి గౌడ్ మాట్లాడుతూ నవాబుపేట్ మండలంలో మహిళలను ఉత్తేజపరుస్తూ మండల టిఆర్ఎస్ పార్టీ లో మహిళలను భాగస్వాములు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని ఎండగడతామని తెలియజేశారు . ప్రతి గ్రామంలో మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలకు కావలసిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా మా కార్యచరణ ఉంటుందని ఆమె తెలిపారు. నవాబుపేట్ మండల మహిళా నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య భద్రత రక్షణ సర్వే





శింగనమల / నార్పల మండలం(జనం రిపోర్టర్): ప్రజల ఆరోగ్య పరిరక్షణ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య భద్రత సర్వే నార్పల లోని పలు కాలనీలలో కొనసాగుతూ ఉంది. ఈ సర్వే ద్వారా దీర్ఘకాలిక వ్యాధులతో సతమతమవుతున్న వారు, క్యాన్సర్ బారిన పడినవారు, నోటి క్యాన్సర్ బారిన పడినవారు, గుండె సంబంధిత వ్యాధులతో ఉన్నవారు, గర్భాశయ క్యాన్సర్ ఉన్నవారు , కుష్టు వ్యాధులు, కిడ్నీ సమస్యలు, ఊపిరితిత్తుల సమస్యలు, క్షయ తదితర రోగాల లక్షణాలు ఉన్న వారిని గుర్తించవచ్చని సూపర్ హెల్త్ సూపర్వైజర్ ప్రమీల బాయ్ తెలిపారు. ఈ సర్వే ఇంటింటికి వెళ్లి చేయాల్సిందని, అలాగే 12 సంవత్సరంల వయసు నిండిన ప్రతి ఒక్కరిని సర్వే చేయాల్సి వస్తుందని, అలాగే వారి యొక్క బీపీని ( రక్తపోటు), షుగర్ లెవెల్స్ ని పరీక్ష చేయాలని తెలిపారు. లబ్ధిదారునికి చివరిలో ఓటీపీ ద్వారా కానీ, వేలిముద్ర ద్వారా కానీ సర్వే పూర్తి చేయడం జరుగుతుందని, అనంతరం వారికి 14 అంకెలతో కూడిన ఒక అభాకార్డు నెంబర్ ( ఆయుష్మాన్ కార్డ్) వస్తుందని తెలిపారు. ఈ కార్డు ద్వారా సంవత్సరానికి ప్రతి ఒక్కరూ ఐదు లక్షల వరకు విలువైన వైద్యం ని పొందవచ్చని తెలిపారు. ప్రతి కుటుంబములో ఉన్నవారు తమ ఆరోగ్య స్థితిని తెలుసుకోవడానికి మరియు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆయుష్మాన్ కార్డ్ ని అందరూ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపర్వైజర్ ప్రమీల భాయి, ఏఎన్ఎం లక్ష్మీదేవి, ఆశా వర్కర్లు అంజనమ్మ, అంబికా తదితరులు పాల్గొన్నారు.

# "మార్చి 8 హక్కుల పోరాట దినంగా జరుపుకుందాం"




ఎటపాక (జనం రిపోర్టర్):అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం ,గుండాల కాలనీలో ఈరోజు ఐద్వా మహిళలు, డ్వాక్రా మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభ గుండాల కాలనీలో జరుపారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ప్రపంచవ్యాప్తంగా స్వేచ్ఛ, సమానత్వం, స్త్రీ విముక్తి కోసం పోరాడి సాధించ కున్న రోజు అని, ఆనాటి నుండి నేటి వరకు ప్రపంచ మహిళలందరూ హక్కుల దినంగా పాటిస్తున్నటువంటి రోజని ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ పద్మ అన్నారు. 1887లో మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో బట్టలమిల్లులలోపని చేసే మహిళలు 18 గంటల పని విధానాన్ని తగ్గించాలని, పని ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వేతనాల పెంపు, మహిళలకు ఓటు హక్కు కావాలని, భారీ ప్రదర్శన నిర్వహించారు. యజమాన్యం మహిళలను నిర్బంధించి కాల్పులు జరిపిందని, ఆ కాల్పుల్లో దాదాపు 146 మంది మహిళలు మృతి చెందారని, అయినప్పటికీ పట్టుదలతో సమ్మెను కొనసాగించి 18 గంటలు పని విధానాన్ని వ్యతిరేకించి ఎనిమిది గంటల కొరకు స్త్రీలు పెద్ద సంఖ్యలో పోరాడారని పద్మ అన్నారు. వేతనాల పెంపు, వసతి సౌకర్యాలు, పిల్లలకు పాలు ఇచ్చే సమయం వంటి డిమాండ్లను ఆనాడు సాధించుకున్నారని అన్నారు. అయినప్పటికీమహిళపై పెరుగుతున్న హింస గత రెండు మూడు సంవత్సరాల నుంచి చూస్తే దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా, ఇంటాబయటా హింస బాగా పెరిగిపోయిందని, హింసలో రెండో స్థానంలో భారత దేశమే ఉందని, ఈ రోజు లెక్కల ప్రకారం 22 నిమిషాలకు ఒక మహిళలపై అత్యాచారం, 76 నిమిషాలకు ఒక వరకట్నం హత్య ఇప్పటికీ జరుగుతున్నాయని, ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు ఉద్యోగ అవకాశాలు లేక చాలీ చాలని వేతనాలతో ఇంకా ఆశ, అంగన్వాడి రంగాల్లో మహిళలు పని చేస్తున్నారని ఆమె అన్నారు. ఈ ప్రభుత్వం శ్రామిక మహిళలతో వెట్టి చాకిరీ చేయించుకుంటుందని ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కార్మికులకు కనిషవేతనం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. మన హక్కుల కోసం, చట్టాల కోసం మహిళలందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. అంతేకాదు ఈనాడు నిత్యవసర వస్తువుల ధరలు గ్యాస్ పెట్రోలు డీజిల్ లాంటివి రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలకు సరైన ఆహారం తినక రత్తహీనతతో బాధపడుతున్నారని, మద్యం షాపులు ఓపెన్ చేసి మద్యానికి రెక్కలొచ్చి బడిగుడి అని తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ మద్యాన్ని అమ్ముతున్నారని ఆమె అన్నారు.33 శాతం మంది ఒంటరి మహిళల్లో మద్యం మహమ్మారికి బలై భర్తను పోగొట్టుకున్న వాళు ఇప్పటికే మన రాష్ట్రం ఉన్నారన్నారు. వారి సంఖ్య రోజుకి పెరిగిపోతుందని, అలాగే డ్వాక్రా మహిళల్లో అప్పటినుంచి ఇప్పటి వరకు పావలా వడ్డీ రుణాల కోసం, అలాగే ఉచిత గ్యాస్, వడ్డీ లేని రుణాలు, డ్వాక్రా నిధుల్ని పెంచాలని, అప్పులను రద్దు చేయాలని ఈ డిమాండ్లతో ఐద్వా పోరాటాలు చేస్తుందని, ఆ రకంగా డ్వాక్రా మహిళలందరూ రాబోయే కాలంలో మహిళ సంఘం (ఐద్వా) ఇచ్చే పిలుపులో మీరందరూ భాగం కావాలని అన్నారు. మహిళా సాధికారతంటే ఒక ఫించన్ లేదా పక్కా ఇల్లు లేదంటే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందిస్తే అది మహిళా సాధికార తవుతుందా? అని మనం ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. మహిళా సాధికారత అంటే సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల్లో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతి రంగాల్లో భాగస్వామ్యం సాధించినప్పుడే, విద్య ఉద్యోగ రంగాల్లో రాజకీయ నిర్ణయ అధికారాల్లో సమాజ భాగస్వామ్యం సాధించటం సాధికార అవుతుందని అన్నారు. మహిళా విముక్తి కోసం సాగే ఉద్యమాల్లో మహిళలందరూ పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కమిటీ సభ్యురాలు తోట రమణ, గంపల సత్యవతి, రాధా, సుమిత్ర, అలాగే డ్వాక్రా వివో సభ్యులు శారద, సావిత్రమ్మ, మరియు అంగన్వాడి నుండి తోట పుష్ప, సుభద్ర, సరోజినీ అలాగే మహిళా డాక్టర్ లక్ష్మి, ఏఎన్ఎం జయ,గ్రామ దీపిక కళ్యాణి, డ్వాక్రా లీడర్లు లక్ష్మీ, వెంకటమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి




రాజవొమ్మంగి,రంపచోడవరం,(జనం రిపోర్టర్):ఏజెన్సీలోని మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. శనివారం స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్లో ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి ముఖ్య అతిథులుగా రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ రంపచోడవరం వెలుగు అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ గతంలో మహిళలు ఏ విధముగా జీవించింది ప్రస్తుతం మహిళలు ఏ విధంగా ఉన్నది ఒక్కసారి ప్రతి మహిళ పరిశీలించుకోవాలని ఆమె అన్నారు అదేవిధంగా గతంలో మహిళలు ఇంటి పని, వంట పని, వ్యవసాయ పనులు చేసేవారిని ప్రస్తుతం అన్ని రంగాలలో పురుషుల కంటే మహిళలే ముందున్నారని ఆమె అన్నారు. ఏజెన్సీలోని ప్రతి మహిళ మీ పిల్లలను బాగా చదివించి మంచి మంచి పెద్ద స్థాయి ఉద్యోగాలు పొందే విధంగా పిల్లలను ప్రోత్సహించాలని ఆమె అన్నారు. ప్రతి మహిళ మీ పిల్లల ప్రతిరోజు ఏమి చేయుచున్నది ఎప్పటికప్పుడు గమనించాలని మహిళలను కోరారు. ఏజెన్సీలో 18 సంవత్సరాలు నిండకుండా ఏ ఆడపిల్లకి పెళ్లిళ్లు చేసిన చట్ట రీత్యా నేరం అవుతుందని ఆమె అన్నారు. ఏజెన్సీలోని బాల్యవివాహాలు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు. నేను అంగన్వాడి కార్యకర్త నుండి ఎమ్మెల్యే అయి అసెంబ్లీలో సీట్ నెంబర్ 84 లో కూర్చోవడం ప్రతి మహిళ గర్వించదగ్గ విషయమని ఆమె అన్నారు. ఏజెన్సీలోని ప్రతి మహిళ బాగా చదివి కేంద్ర రాష్ట్ర స్థాయి ఉద్యోగాలు పొందే విధంగా రాజకీయంగా ఎదిగే విధంగా ప్రతి మహిళ ముందుకు సాగాలని ఆమె అన్నారు. రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం మహిళల హక్కుల కోసం అనేక పోరాటాలు చేయడం జరిగిందని అదేవిధంగా ప్రస్తుతం అన్ని రంగాలలోనూ మహిళలు ముందంజలో ఉన్నారని ఆయన అన్నారు. మహిళల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఈ పథకాలు సద్వినియోగపరుచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని మహిళా సంఘాల ద్వారా వంద రకాలైన వస్తువులు తయారుచేసి మార్కెట్కు పంపే విధంగా ఏప్రిల్ నెల నుండి ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని మహిళల అభివృద్ధికి ఐటీడీఏ ఎప్పటికప్పుడు ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని ప్రతి మహిళ అన్ని రంగాలలో అభివృద్ధి చెంది విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్ప శ్రీ మాట్లాడుతూ మన భారతదేశానికి స్వాతంత్రం రాక ముందు మహిళలకు ఏమి హక్కులు లేవని 1947 సంవత్సరంలో మన భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మన దేశంలోనే ప్రతి మహిళకు కొన్ని హక్కులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడం జరిగిందని ఆమె అన్నారు. మన భారతదేశంలో 18 సంవత్సరాల నిండిన యువతి యువకులకు మన కేంద్ర ప్రభుత్వం ఓటు హక్కు కల్పించడం జరిగిందని అదేవిధంగా చాలామంది మహిళలు హెలికాప్టర్లు పైలెట్లుగా, విమాన పైలట్లుగా, వాహనాల డ్రైవర్లుగా, ట్రైన్ డ్రైవర్లుగా మనదేశంలో మహిళలు పనిచేయుచున్నారని ఆమె అన్నారు. ఏజెన్సీలోని ప్రతి మహిళ ఆదర్శంగా నిలవాలని ఆమె అన్నారు. అనంతరం వెలుగు ద్వారా 2024,2025 వార్షిక సంవత్సరానికి గాను శ్రీనిధి రుణాలు 1115 మహిళా సంఘాలకు 3888 మంది సభ్యులకు 22.91 కోట్లు, బ్యాంకు లింకేజీ రుణాలు 3151 సంఘాలకు 169.50 కోట్లు, బ్యాంకు లింకేజీ రుణాలు 300 సంఘాలకు 16.27 కోట్లు, శ్రీనిధి రుణాలు 187 సంఘాలకు 3,29,95,000/-రూపాయలు, రివలింగ్ ఫండ్ రుణాలు గంగవరం, మారేడుమిల్లి, వై రామవరం మండలాలకు 30,00000/- రూపాయలు మహిళా సంఘ సభ్యులకు శాసనసభ్యులు వారి చేతుల మీదుగా, ప్రాజెక్ట్ అధికారి వారి చేతుల మీదుగా, సబ్ కలెక్టర్ వారి చేతుల మీదుగా స్థానిక ప్రజాప్రతినిధుల చేతులు మీదుగా చెక్కులు అందజేయడం జరిగింది. అదేవిధంగా ఇద్దరు మహిళలకు రెండు ఆటోలు ఒక్కొక్క ఆటో మూడు లక్షల రూపాయల వ్యయంతో రెండు ఆటోలకు ఆరు లక్షలతో వడ్డీ లేని రుణాలు 48 వాయిదాల తో తిరిగి చెల్లించే విధంగా యాట్ల మంగాదేవి, విజయలక్ష్మి కి ఎమ్మెల్యే వారి చేతుల మీదుగా, ప్రాజెక్ట్ అధికారి వారి చేతుల మీదుగా, రంపచోడవరం సబ్ కలెక్టర్ వారి చేతుల మీదుగా ఆటోలు అందజేయడం జరిగింది. అదేవిధంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఎస్టీ మహిళలకు, బీసీ మహిళలకు 90 రోజులపాటు 11 మండలాల్లో, 11 సెంటర్లలో కుట్టుమిషన్లపై శిక్షణ ఇచ్చి అనంతరం సబ్సిడీపై శిక్షణ పొందిన మహిళలకు మిషన్లు అందజేయడం జరుగుతుందని శాసనసభ్యులు తెలిపారు. అదేవిధంగా జనరల్ రిసోర్స్ ఫండ్ రుణములు రంపచోడవరం మండలానికి 5,00,000/- రూపాయలు చెక్కును అందజేయడం జరిగింది. వీడి వీకే రుణాల ద్వారా మూడు మిల్లెట్ యూనిట్లు ఐదు లక్షల 20వేల రూపాయల వ్యాయం కలిగినవి ఉచితముగా సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ప్రపంచ మహిళ దినోత్సవం పురస్కరించుకొని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి వారికి, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీవారికి, రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వారి సతీమణి అయినటువంటి ప్రసన్న వారికి, రంపచోడవరం మండల అధ్యక్షులు బంధం శ్రీదేవి వారికి సాలువాలుతో, మెమెంటోలతో, బొక్కెలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డి ఎస్ వి రమణ, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, రంపచోడవరం సర్పంచ్ మంగ బోజ్జయ్య, వెలుగు ఏపిడి దేగలయ్య, ఎంపీడీవో చుట్టం శ్రీనివాస్ దొర,డిపియమ్ అపర్ణ, యస్. ఓ టి.మార్తమ్మ,పరమేశ్వర రావు, జనసేన వీర మహిళ సీతామాలక్ష్మి, ఈజీ ఎమ్మెస్ ప్రెసిడెంట్ వరలక్ష్మి, స్థానిక నాయకులు అడబాల బాపిరాజు,సలాది బాపిరాజు, పి. అనంత మోహన్, కారం సురేష్, హెచ్డిఎఫ్సి మేనేజర్ టి. మురళి, 11 మండలాలకు సంబంధించిన ఎ పి యమ్ లు , 11 మండలాలకు సంబంధించిన మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహిళా సంఘ సభ్యుల లీడర్లకు మహిళా దినోత్సవం పురస్కరించుకొని సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.




EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com